ABN ఆంధ్రజ్యోతి

# విజయవాడకు తూర్పు బైపాస్




## 75 కిలోమీటర్ల పొడవున ప్రతిపాదించిన రాష్ట్ర ప్రభుత్వం

దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న విజయవాడ తూర్పు బైపా్‌స్‌కు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారం తెలిపింది. ఈ బైపాస్ ప్రాజెక్టును ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈ ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినా, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతోనే ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లాలని భావిస్తోంది. బైపా్‌స్‌కు అవసరమైన భూ సేకరణ వ్యయాన్ని చెరి సగం భరించాలని, మినరల్స్‌కు జీఎస్టీ మినహాయింపులను ఇవ్వాలని కేంద్రం కోరింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం, ఇతర వివరాలు తెలియాల్సి ఉంది. ఈ నెల 17వ తేదీన బెంజ్‌సర్కిల్‌-2 ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవానికి వస్తున్న కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ ప్రాజెక్టుకు వివరాలను ప్రకటించనున్నట్టు తెలుస్తోంది.

- సూత్రప్రాయంగా అంగీకరించిన కేంద్ర ప్రభుత్వం
- ప్రాథమిక నివేదిక ఇవ్వాలని ఎన్‌హెచ్‌కి నిర్దేశం
- 40 కిలోమీటర్ల నిడివితో రూట్ మ్యాప్ సిద్ధం
- భూసేకరణ ఖర్చులో సగం రాష్ట్ర ప్రభుత్వానిదే
- మినరల్స్‌కు జీఎస్టీ మినహాయింపులపై అభ్యర్థన
- రాష్ట్ర ప్రభుత్వ స్పష్టతపై ఆసక్తి
- 17న బెంజ్‌సర్కిల్-2 ఫ్లై ఓవర్ ప్రారంభం
- అదే రోజు తూర్పు బైపా్‌స్‌పై స్పష్టత

**(ఆంధ్రజ్యోతి, విజయవాడ) :** విజయవాడ తూర్పు బైపా్‌స్‌కు సంబంధించిన ప్రాథమిక నివేదిక తయారు చేయాలని జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్) అధికారులను కేంద్రం ఆదేశించింది. దీంతో ఎన్‌హెచ్ అధికారులు ఈ ప్రాజెక్టుపై కసరత్తులు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అలైన్‌మెంట్ ప్రకారం బైపాస్ 75 కిలోమీటర్లకు పైగా పొడవు ఉంది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం చోడవరం వంతెనకు ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. నాడు విజయవాడ తూర్పు బైపా్‌స్‌కు ఆంధ్రజ్యోతి పలు సూచనలు చేసింది. దానికి అనుగుణంగానే కేసరపల్లి నుంచి కంకిపాడు బైపాస్ మీదుగా పెనమలూరు వెలుపల నుంచి చోడవరం మీదుగా గుంటూరుకు కనెక్ట్ అయ్యేలా ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. జాతీయ రహదారుల సంస్థ దీనిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఒక ప్రాథమిక నివేదికను రూపొందించింది. ఈ నివేదిక ప్రకారం.. విజయవాడ తూర్పు బైపా్‌స్‌ను కూడా చిన అవుటపల్లి దగ్గర నుంచి తీసుకురావాలని అలైన్‌మెంట్ సూచించారు. ఎన్‌హెచ్ అలైన్‌మెంట్ ప్రకారం ఈ బైపాస్ చిన అవుటపల్లి నుంచి కంకిపాడు, పెనమలూరు వెలుపల నుంచి కృష్ణానది మీదుగా కాజ దగ్గరకు చేరుకుంటుంది. మొత్తం అలైన్‌మెంట్ 40 కిలోమీటర్లు ఉంటుందని గుర్తించారు. విజయవాడ పశ్చిమ బైపాస్ కూడా చిన అవుటపల్లి నుంచి గన్నవరం, నున్న, గొల్లపూడి వెలుపల నుంచి ఎన్‌హెచ్ - 65 మీదుగా కృష్ణానది మీదుగా కాజ వెళుతుంది. తూర్పు బైపాస్ కూడా చిన అవుటపల్లి నుంచే మొదలై కాజ దగ్గర పూర్తయ్యేలా అలైన్‌మెంట్‌ను రూపొందించారు. ఈ అలైన్‌మెంట్‌ను ఇంకా ఫైనల్ చేయలేదు. ఇది ఒక ప్రతిపాదన మాత్రమే. మార్పులు, చేర్పులు జరిగే అవకాశం కూడా ఉంది. ఈ 40 కిలోమీటర్ల అలైన్‌మెంట్ వల్ల భూ సేకరణ వ్యయం కూడా చాలా తగ్గుతుందన్నది ఎన్‌హెచ్ అధికారుల భావన.



### ● ఫిఫ్టీ.. ఫిఫ్టీకి ప్రభుత్వం అంగీకరిస్తుందా?

రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిపాదించినప్పటికీ, భూ సేకరణలో చెరి సగం భరించాలనే కేంద్ర ప్రభుత్వ సూచనకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందా? లేదా? అనేది చర్చనీయాంశంగా మారింది. ప్రాజెక్టు ప్రాధాన్యత రీత్యా రాష్ట్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసినా.. కాస్ట్ షేరింగ్ అంటే ఎటువంటి వైఖరి తీసుకుంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది. తూర్పు బైపాస్ భూ సేకరణకే రూ.800 కోట్ల వ్యయం అవుతుందన్నది తాత్కాలిక అంచనా. 50 శాతం కాస్ట్ షేరింగ్ అంటే దాదాపు రూ.400 కోట్ల వరకూ అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంత మొత్తాన్ని భరిస్తుందా? అనేది ఇప్పుడు తలెత్తుతున్న సందేహం. విజయవాడ బెంజ్‌సర్కిల్ - ఫ్లైఓవర్ సర్వీసు రోడ్డుకు భూసేకరణకు సంబంధించి రూ.35 కోట్ల పరిహారాన్ని ఇవ్వాల్సి ఉండగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పట్టించుకోవడం లేదు. సర్వీసు రోడ్డు విస్తరణ కంటే పది రెట్లు అదనంగా అయ్యే భూ సేకరణ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరించగలదా? అనేది కూడా ఒక సందేహం. రాష్ట్ర ప్రభుత్వమే ప్రతిపాదించిన ప్రాజెక్టు కాబట్టి వెనకడుగు వేస్తే విమర్శల పాలయ్యే ప్రమాదం కూడా ఉంది.

### 17న గడ్కరీ ప్రకటన

ఈ నెల 17వ తేదీన బెంజ్‌సర్కిల్ - 2 ఫ్లై ఓవర్‌ను కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించనున్నారు. ఇదే సందర్భంలో విజయవాడ తూర్పు బైపా్‌స్‌కు సంబంధించి విధానపరమైన నిర్ణయాన్ని గడ్కరీ ప్రకటించనున్నారని సమాచారం.

- చెన్నై- కోల్‌కతా-హైదరాబాద్ హైవేల అనుసంధానం
- గొల్లపూడి-వెంకటపాలెం మధ్య కృష్ణానదిపై వంతెన
- నాలుగో ప్యాకేజీ పనులు ప్రారంభం
- గన్నవరం విమానాశ్రయం మార్గంలో రద్దీకి బ్రేక్

# అమరావతి బైపాస్‌కు మోక్షం



**అమరావతి, ఆంధ్రప్రభ:** రాజధాని అమరావతికి మహర్దశ పట్టనుంది. విజయవాడ నగర ప్రజల చిరకాల వాంఛగా మిగిలిన బైపాస్ రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గత ఐదేళ్లుగా ఆగిపోయిన పనులు ఇప్పుడే పునఃప్రారంభమయ్యాయి.. గన్నవరం మండలం చిన్నవుటుపల్లి నుంచి గొల్లపూడి వరకు అక్కడి నుంచి గుంటూరు జిల్లా చినకాకాని వరకు ఆరు లైన్ల జాతీయ రహదారి ఏర్పాటు కానుంది. దీంతో విజయవాడ- చెన్నై, చెన్నై- కోల్‌కత, విజయవాడ- హైదరాబాద్ మార్గాల్లో (ఎన్‌హెచ్-16,65) అనుసంధానం కానున్నాయి. ఇందులో భాగంగా కృష్ణానదిపై కృష్ణాజిల్లా గొల్లపూడి నుంచి రాజధాని అమరావతి పరిధిలోని వెంకటపాలెం గ్రామం వరకు కృష్ణానదిపై 3.5 కిలోమీటర్ల మేర వంతెన నిర్మాణానికి మార్గం సుగమమైంది. గత దశాబ్ద కాలం క్రితం గామన్ ఇండియాసంస్థ విజయవాడ బైపాస్‌పనులు దక్కించుకుంది. అయితే డీపీఆర్‌లో జాప్యంతో పాటు రాష్ట్ర విభజన అనంతరం 2016లో రాజధాని ప్రాంత ప్రాధికార అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ) పరిధిలోకి రావటంతో గత తెలుగుదేశం ప్రభుత్వం అమరావతికి ఐకానిక్ వంతెన నిర్మిస్తూ బైపాస్ ఏర్పాటు చేయాలని పట్టుపట్టింది. అయితే ఇది సాధ్యపడదని కాంట్రాక్ట్ సంస్థ నిరాకరించింది. దీంతో గత ఐదేళ్లుగా రాజధాని గ్రామాలను తాకుతూ ఏర్పాటు కావాల్సిన ఈ బైపాస్ రోడ్డు పనులు నిలిచిపోయాయి. గత రెండేళ్ల క్రితం అధికారపగ్గాలు చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో డీపీఆర్ మాదిరిగానే బైపాస్ నిర్మాణం జరపాలని ఐకానిక్ బ్రిడ్జి ప్రతిపాదనను తిరస్కరించారు. దీంతో ఎన్‌హెచ్‌ఏఐ సంస్థ ఇటీవలే పనులు ప్రారంభించింది. నాలుగో ప్యాకేజీగా గొల్లపూడి నుంచి వెంకటపాలెం వంతెనతో పాటు చినకాకాని వరకు రహదారి నిర్మాణం (18 కిలోమీటర్లు) మేర ఆదానీ, నవయుగ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీలు జాయింట్ వెంచర్‌గా పనులు చేపట్టాయి. గన్నవరం మండలం చినవుటుపల్లి నుంచిగొల్లపూడి వరకు 30 కిలోమీటర్ల రహదారిని మరో సంస్థ చేజిక్కించుకుంది. చినవుటుపల్లి, నున్న మీదుగా గొల్లపూడి వరకు రహదారి విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. అయితే అమరావతి వైపు కృష్ణానదిపై వంతెన పనులు నిలిచిపోయాయి. పనులు వెంటనే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఇందులో భాగంగా రాజధాని అమరావతి ప్రాంతంలో పనులు ప్రారంభించారు. విజయవాడ బైపాస్‌లో భాగంగా చినవుటుపల్లి నుంచి మంగళగిరి మండలం చినకా కాని వరకు 48 కిలోమీటర్లమేర ఆరులైన్లరహదారి వచ్చేఏడాదినాటికిపూర్తికాగలదని చెప్తున్నారు. దీనివల్ల ఎన్‌హెచ్-16 చెన్నై- కోల్‌కత మార్గం లో గన్న వరం విమానా శ్ర యం, రామ వర ప్పాడు, బెంజి సర్కి ల్, ఎనికేపాడు జంక్షన్ల వద్ద ట్రాఫిక్ రద్దీ సమస్య తలెత్తదు. విజయవాడ నగరాన్ని ట్రాఫిక్ నుంచి విముక్తం చేసేందుకు నిర్దేశించిన ఈ బైపాస్ నిర్మాణ వ్య యం మొత్తం రూ. 15 వందల కోట్లుగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్లాల్సిన వాహనాలు, చెన్నై నుంచి కోల్‌కత వైపు వెళ్లా వాహనాలు కనకదుర్గమ్మ వారధి మీదుగా మాత్రమే రాకపోకలు కొనసాగిస్తున్నాయి.

బైపాస్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ నుంచి (ఎన్‌హెచ్ -65) మీదుగా వచ్చే వాహనాలు గొల్లపూడి నుంచి చినకాకాని మీదుగా చెన్నై వెళ్లే వీ లు కలుగుతుంది. బెంజి సర్కిల్ వద్ద విజయవాడ- కోల్‌కత మార్గంలో ఫ్లై ఓవర్ల నిర్మాణం పూర్తయినా, ఎన్‌హెచ్-65 పరిధిలో కనకదుర్గమ్మ ఆలయం వద్ద మరో ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగినా ట్రాఫిక్ నియంత్రణ కావటంలేదు. బైపాస్ నిర్మా ణంతో రాజధాని అమరావతికి రవాణా సౌలభ్యం మెరుగుపడనుంది. ఇందుకు సం బంధిం చి భూ సేకరణ పనులు కూడా పూర్తయ్యాయి. నిర్మాణం వచ్చే ఏడాది నాటికి పూర్త యితే విజయవాడతో పాటు అమరావతి రాజధాని ప్రాంత వాసుల కల ఫలించినట్లే.

ఆంధ్రప్రభ Fri, 03 December 2021
https://epaper.prabhanews.com/c/64713159